



సోమవారం 14 జూలై 2025 పేజీలు : 10



# మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం.

సంయుక్త జిల్లా అయిన మెదక్ లోని పెద్దారెడ్డి పేట గ్రామ సమీపంలో 1100 మి.మీ. డయా పైప్‌లైన్‌లో లీకేజీ సరిదిద్దే క్రమంలో ఈనెల 15 మరియు 16 తేదీలలో మెదక్ నియోజకవర్గం అందోల్. నారాయణఖేడ్ నియోజకవర్గాలలోని కొన్ని ప్రాంతాలు మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని

## బీసీ లను మభ్యపెట్టడానికే

# రిజర్వేషన్ల నాటకం

42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్

అమలు కానీ ఆర్డినెన్స్ తేవడం కాంగ్రెస్ మోసపూరిత ఆలోచన

అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



## ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికలు జరుపుకోవాలి

### చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే సహించేది లేదు

### ప్రజల రక్షణ కోసమే పోలీసులు.. రాయపోల్ ఎస్సై మానస

ప్రశాంతవాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలను జరుపుకోవాలని రాయపోల్ ఎస్సై మానస ప్రజలకు సూచించారు. ఆదివారం గ్రామ విపిఓ తో కలిసి రాయపోల్ మండల కేంద్రాన్న సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలిని ప్రజలకు. వ్యాపారులకు ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు.






## రైతులపై కనికరం చూపని

# కరెంట్ అధికారులు

విద్యుత్ సరఫరా లేక పంటలు వేసుకోలేకపోతున్న రైతులు.

విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు కనెక్షన్ ఇవ్వాలని రైతుల ఆందోళన.

# బీసీ లను మభ్యపెట్టడానికే రిజర్వేషన్ల నాటకం

-42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్

-అమలు కానీ ఆర్డినెన్స్ తేవడం కాంగ్రెస్ మోసపూరిత ఆలోచన

-అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**అందోలు, జూలై 13, (ప్రజా జ్యోతి):** బిసి లను మభ్య పెట్టడానికే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తాం అంటూ అమలు కానీ ఆర్డినెన్స్ పేరుతో కపట నాటకానికి కాంగ్రెస్ తెరదీసిందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ కాంగ్రెస్ ఊకదంతుడు ఉపన్యాసాలు ఇస్తూ స్థానిక సంస్థల ఎలక్షన్ లు పోస్ట్ ఫోన్ చేస్తూ వస్తుందని అన్నారు. రిజర్వేషన్ లు అమలుచేయడంలో చిత్తశుద్ధి ఉంటే అధికారంలోకి వచ్చి ఇరవై నెలలు గడుస్తున్నా ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఆర్డినేన్స్ తేవడం అనేది పక్కా రాజకీయ ఎత్తుగడగా క్రాంతి కిరణ్ అభివర్ణించారు. నియోజకవర్గ బిసి నాయకులతో కలిసి అందోలులోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో క్రాంతి కిరణ్ మాట్లాడారు. నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ లో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించాకా మళ్ళీ ఆర్డినేన్స్ తేవడం న్యాయాపరంగా ఎట్లా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ తీర్మానము కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగా గవర్నర్ కు ఆర్సినేన్స్ జారీ చేసే అధికారం ఉండదనే విషయం తెలిసి కూడా బిసి ప్రజలను మభ్య పెట్టడానికే ఆర్డినేన్స్ విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని అన్నారు. ఇదంతా స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్ అని అభివర్ణించారు. కామరెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న బడ్జెట్ లో బి సి లకు ఇరవై వేల కోట్లు, కాంట్రాక్ట్ లలో యాభై శాతం రిజర్వేషన్, పది లక్షల వడ్డీ లేని రుణాలు వంటి అనేక హామీలను



అమలుచేయకుండా తప్పించుకోడానికి ఈ కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసంచేసి ఇప్పుడు మళ్ళీ ఎన్నికల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ డ్రామా ఆడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ల అమలు కొరకు గత 20 నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒప్పించలేకపోతున్నారు అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆందోల్ పార్టీ సీనియర్ నాయకులు లింగా గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, పైతరా సాయికుమార్, ఆందోల్ మాజీ ఎంపీపీ రామ గౌడ్, శశికుమార్, టేక్మల్ మండల అధ్యక్షులు బత్తుల వీరప్ప అల్లాదుర్గం అధ్యక్షులు నర్సంహులు, రాయికోడ్, వట్పల్లి మండల నాయకులు వీరారెడ్డి, వినోద్ గౌడ్, చౌటకూర్ మండల అధ్యక్షుడు శివకుమార్ తో పాటు తదితర బి సి నాయకులు పాల్గొన్నారు.

## కాక్‌టెయిల్స్ కలెక్షన్‌ను విడుదల చేసిన టైటాన్

**హైదరాబాద్ :** తమ కీలక పంపిణీదారు కమల్ వాచ్ కంపెనీతో కలసి కాక్‌టెయిల్స్ కలెక్షన్ వాచ్‌లను తాజ్ డెక్కన్ హొటల్లో టైటాన్ రాగ విడుదల చేసింది. నేటి మహిళలు తమదైన ముద్ర వేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్‌మెంట్ వాచ్‌ల ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఫ్యాషన్, సోదరభావాన్ని మిళితం చేసిన ప్రత్యేక కార్యక్రమాల ద్వారా థీమ్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్లు లక్ష్మీ రెడ్డి, తహెరా ప్రాణం పోశారు. స్టిర్ అప్ ద నైట్ ఇన్ స్టైల్ అంటూ అతిథులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టైటాన్ రాగ, మల్టీ బ్రాండ్ రిటైల్ నేషనల్ సేల్స్ హెడ్ రాహుల్ పాండే, హైదరాబాద్‌లో రాగ కీలక పంపిణీ భాగస్వామి అయిన కమల్ వాచ్ కంపెనీ డైరెక్టర్ రాజేందర్ తోట్ల పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**చేవెళ్ల :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. రుణమాఫీ,రైతులకు రైతు భరోసా, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని గుర్తు చేశారు. చేవెళ్ల మండలంలోని ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ఎన్నుకుంటామని కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతకు ప్రాధాన్యత ఇస్తామని, ఈ అవకాశాన్ని గ్రామీణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## భూభారతితో రైతుల కష్టాలు తీరేనా!?

**నారాయణపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు సమస్యలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నెరవేరుతాయని భూ భారతి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం చుట్టారు.నారాయణ పేట జిల్లా మద్దూర్ మండలంలో భూ భారతిలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో చాలామంది రైతులు తాము పడుతున్న ఇబ్బందుల గురించి భూ భారతి రెవెన్యూ సదస్సులో భారీ ఎత్తున్న దరఖాస్తులు చేసుకున్నారు.మద్దూర్ మండలాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి గత నెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.ఈ సదస్సులకు జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో, తహశీల్ధార్ ఆధ్వర్యంలో వివిధ రెవెన్యూ గ్రామాల నుంచి మొత్తం 1341 దరఖాస్తులను దాఖలు చేసుకున్నారు.భూ సమస్యలను పరిష్కారిస్తామని ధరణి స్థానంలో భూ భారతిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది.మద్దూర్ మండలంలో మొత్తం 1341 దరఖాస్తుల్లో కొంతమందికి ఫోన్‌ల ద్వారా సమాచారం ఇచ్చి నేరుగా రెవెన్యూ అధికారులు వారివారి ల్యాండ్‌లోకి వెళ్లి ఎంక్వయిరీ చేశారు.ఇంకా చాలామంది రైతులకు ఫోన్ సమాచారం రాలేదని చాలామంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం 475 దరఖాస్తులకు మాత్రమే పరిష్కరించినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.భూ భారతి కింద మొదట పైలెట్ ప్రాజెక్ట్ కింద 3 మండలాలు ఎంపిక చేశారు.వాటిలో మద్దూర్ మండలంలో 1341 దరఖాస్తులు స్వీకరించారు.వీటికి సంబంధించి జూన్ 2వ తేదీన ప్రొసీడింగ్ అర్డర్‌లు ఇస్తామని రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారులు సదస్సులో రైతులకు హామీలిచ్చారు.కొందరికి మాత్రమే ఇచ్చారు.ఇంకా రైతులకు సదస్సులు జరిగి నెల రోజులు అవుతున్నా వీటికి మోక్షం లభించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి రైతులకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.1345 దరఖాస్తుల్లో అధికారులు పరిశీలన చేసి 475 మంది రైతుల భూ సమస్యలు తీర్చడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు.మిగతా 866 మంది రైతుల దరఖాస్తులు

## స్థానిక ఎన్నికలలో ఎస్సీలకు అవకాశం కల్పించాలి,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 13:** నర్సాపూర్ నియోజకవర్గం ఏర్పడ్డ నుంచి మా గ్రామానికి సర్పంచ్ గాని,ఎంపీటీసీ గానీ ఎస్సీ సామాజిక వర్గానికి ఇంతవరకు రిజర్వేషన్ అవకాశం రాలేదు అని స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు కోరారు,శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్ల పై స్పందిస్తూ మా గ్రామానికి 2025-2026 స్థానిక ఎన్నికలలో ఎస్సీ దళిత కులాలకు రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో మహేష్,మైపాల్,బిక్షపతి ఎస్సీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ, మంకాళ, ఇమామ్గూడ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించబడిన మహంకాళి అమ్మవారి బోనాల జాతరల్లో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానికులతో మమేకమై సంబరాల్లో పాల్గొన్న ఆమె, తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.

## తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాల కుట్ర

**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాలు, జాగృతి నాయకులు, ఎమ్మెల్సీ కవిత అనుచరులు కూట్ర పూర్వకంగానే దాడి చేశారని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. తీన్మార్ మల్లన్నపై దాడిని అజయ్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. తీన్మార్ మల్లన్నకు బీసీ సమాజం అండగా నిలబడుతుందన్నారు. తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో బీసీ నాయకులపై దాడులు చేస్తే అగ్రవర్ణ పార్టీలకు రాబోయే రోజుల్లో కనుమరుగైపోతాయని అన్నారు

## మహాకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

సికింద్రాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరకు హాజరయ్యారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు సీఎంకు వేదాశీర్వచనాలిచ్చారు. సీఎం వెంట మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ ఉన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని రేవంత్‌రెడ్డి ప్రార్థించారు. మహాకాళి బోనాల జాతర ఘనంగా సాగుతోంది. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా 6 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. నేడు బోనాలు, ఫలహారబండ్ల ఊరేగింపు, 14న రంగం, పోతరాజుల గావు, అంబారీపై అమ్మవారి ఊరేగింపు జరగనుంది. ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సిద్దిపేట రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**సిద్ధిపేట ప్రజాజ్యోతి :** సిద్ధిపేట రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా భూంపల్లి రాజలింగం, భూంపల్లి కనకరాజు ఎన్నికయ్యారు. ఆదివారం సిద్ధిపేటలో రజక సంఘం పట్టణ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా భూంపల్లి లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా చెవిటి శ్యామ్, కార్యదర్శి కోడూరి మల్లికార్జున్, సహాయక కార్యదర్శిగా నారాయణరావుపేట నరేష్,కోశాధికారి అంతగిరి పోచయ్య, డైరెక్టర్లు భూంపల్లి చందు, అల్లీపురం మల్లేశం, చిట్టపురం బిక్షపతి,బోనగిరి శ్రీనివాస్,భూంపల్లి శ్రీహరి, మీడియా అడ్వైజర్ చెవిటి సంతోష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన ఎన్నికైన కార్యవర్గాన్ని నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు భూంపల్లి లింగస్వామి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం దిశగా సంఘ సభ్యులతో కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. ఇప్పటికే ఆగిపోయిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించి, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూంపల్లి శ్రీనివాస్,చెవిటి రాజు,బోనగిరి కనకయ్య,కానిగంటి అంజయ్య,బోనగిరి నందం కోడూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# భాష సాంస్కృతిక శాఖ సలహాదారుడిగా ఎన్నికైన దరువు అంజన్నను శాలువాతో సన్మానం

**ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్**




**రాయపోల్ జులై 13 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం టూరిజం మరియు భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడుగా రాష్ట్ర ప్రభుత్వం దరువు అంజన్నను నియమించగా, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఆదివారం హైదారాబాద్ లో దరువు అంజన్నను కలిసి సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం టూరిజం మరియు భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడిగా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్నను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నమన్నారు. అలాగే అంజన్నకు ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నెరవేర్చి పదవికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. అనంతరం అంజన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై తమ వంతుగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు అప్పగించిన ఇట్టి మహత్తర బాధ్యతలు భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే తను సంపాదించే సంపదలో కొంతభాగం సమాజం కోసం ఖర్చు చేస్తూ అనేక ప్రజా సేవా కార్యక్రమాలను చేపడుతూ, నాకు శుభాకాంక్షలు తెలిపిన సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, జర్నలిస్ట్ మన్నే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీసీసీబీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**ప్రజా జ్యోతి, కొండపాక, జూలై 13 :** ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి 53 వ జన్మదినం సందర్భంగా పిఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు ఆధ్వర్యంలో దుద్దెడ స్వయం భూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్, వైస్ చైర్మన్ బట్ట పర్ష రాములు, మండల అధ్యక్షుడు వాసరి లింగరావు, నాయకులు మంచాల కనకరాములు, సుదర్శన్, మాజీ సర్పంచ్ మహదేవ్ ఆరేపల్లి, శ్రీనివాస్, రేపాక స్వామి, గంగుల వేంకటేశం, అఖిల్, సిద్దులు, చిరంజివి, జాని, అంజి, శంభయ్య, నరేష్ లతో పాటు సిడిఆర్ సేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



**మార్కూక్ జులై 11(ప్రజాజ్యోతి )సిద్ది పేట** జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి సత్యనారాయణకు 28500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కొండపాక, జూలై 13** :సీఎంఆర్ఎఫ్ పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దెడ గ్రామానికి చెందిన కోడెల యాదగిరికి 60 వేలు, కూరాటి రాజుకు 55వేలు, జక్కుల బాలయ్యలకు 14 వేల ఐదు వందల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, బీఆరెస్ యూత్ అధ్యక్షులు చిక్కుడుబాను, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, విద్యార్థి నాయకులు గాదగోని రాకేష్ గౌడ్, కోడెల నరేష్, పిట్ల సంతోష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కవి అంజయ్యకు పురస్కారం



**తొగుట జూలై 13 (ప్రజా జ్యోతి):** భారతీ సాహితీ సమితి కోరుట్ల వారు అవధాన కేసరి శ్రీ అందె వెంకట్రాజము స్మారక పురస్కారం సిద్ధిపేట జిల్లా తొగుట మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన సహజకవి అష్టావధాని శ్రీ బండకాడి అంజయ్య గౌడ్ కు జ్ఞాపిక మెమెంటో ఐదువేల నగదు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు శ్రీ కంజర్ల రామాచారి కార్యదర్శి బట్టు హరికృష్ణ, ఆర్థిక కార్యదర్శి అందె వెంకటరాజం కుమారుడు రాజేంద్రప్రసాద్ అవధాన విద్యా వికాస పరిషత్ అధ్యక్షులు మారుమాముల దత్తాత్రేయ శర్మ గారు అవధాన మరాళ శతావధాని ఆముదాల మురళీ , సంస్కృత పండితులు కొరిడె విశ్వనాథ శర్మ సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## వరుణుడు కరుణించాలని ప్రత్యేక పూజలు



**రాయికోడ్ జులై 13 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని షాపూర్ గ్రామస్తులు వర్షాలు సమృద్ధిగా కురుస్తూ పంటలు బాగా పండాలని ఆదివారం బీరప్ప స్వామి కి మొక్కులు కోరుకున్నారు. అక్కడే వంటలు చేసుకుని నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే సహించేది లేదు**

**ప్రజల రక్షణ కోసమే పోలీసులు**

**రాయపోల్ ఎస్సై మానస**




**రాయపోల్ జూలై 13 ప్రజా జ్యోతి** ప్రశాంతవాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలను జరుపుకోవాలని రాయపోల్ ఎస్సై మానస ప్రజలకు సూచించారు. ఆదివారం గ్రామ విపిఓ తో కలిసి రాయపోల్ మండల కేంద్రాన్న సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలిని ప్రజలకు. వ్యాపారులకు ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ద-తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం.

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు మండలాలలో 15.16.తేదీలలో . నీటిపారుదల శాఖ ఇంజినీర్ నాగభూషణం .



**కల్హే ర్. 13.జూలై. టప్రజా జ్యోతి ఈ** సంయుక్త జిల్లా అయిన మెదక్ లోని పెద్దారెడ్డి పేట గ్రామ సమీపంలో 1100 మి.మీ. డయా పైప్లైన్లో లీకేజీ సరిదిద్దే క్రమంలో ఈనెల 15 మరియు 16 తేదీలలో మెదక్ నియోజకవర్గం అందోల్. నారాయణఖేడ్ నియోజకవర్గాలలోని కొన్ని ప్రాంతాలు మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని మెదక్ మిషన్ భగీరథ గ్రిడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయంపై మిషన్ భగీరథ గ్రిడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం మాట్లాడుతూ, పెద్దారెడ్డిపేట గ్రామ సమీపంలో 1100 మి.మీ. డయా పైప్లైన్లో లీకేజీ సంభవించిందని తెలుపుతూ . రేపు ఉదయం మేము సరిదిద్దే పనిని చేపడుతున్నట్లు, అదనంగా, 90 ఎం.ఎల్.డి నీటి శుద్ధి కర్మాగారంలో నిర్వహణ పనులు జరగాల్సి ఉందన్నారు.ఈ లీకేజీ కారణంగా, ప్రభావిత ప్రాంతాలలో మొత్తం మెదక్ నియోజకవర్గం అందోల్. నారాయణఖేడ్ నియోజకవర్గాలలోని కొన్ని ప్రాంతాలు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. అందువల్ల, రెండు పనులను పూర్తి చేయడానికి రెండు రోజులు ఈనెల 15,16 రెండు రోజులు అవసరం. ఉందని తెలిపారు.జూలై 16 మధ్యాహ్నం నుండి నీటి సరఫరా తిరిగి ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రత్యామ్నాయ సరఫరాగా స్థానిక వనరులను ఏర్పాటు చేసుకోవాలని అన్ని మండలాలకు సమాచారం మేరకు తెలియజేయడం జరిగిందన్నారు. 16 వ తారీఖున మధ్యాహ్నం నుండి తిరిగి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కొండపోచమ్మ ఆలయాభివృద్దికి కృషి

– చైర్ పర్సన్ అనుగీత



**జగదేవపూర్: జూలై 13(ప్రజాజ్యోతి)** కొండపోచమ్మ ఆలయాభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని చైర్ పర్సన్ అనుగీత అన్నారు. ఆదివారం కొండపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో డైరెక్టర్ లు వెంకటరాంరెడ్డి, నర్సింలు, రాజు, నరేష్ లతో కలిసి ఆలయాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండపోచమ్మ ఆలయం వద్ద ప్రధాన సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య, మహిళా భక్తులకు సౌకర్యాలు, పారిశుద్ధ్యం, అతిధుల కోసం గెస్ట్ హౌస్ నిర్మాణం అవసరమని గుర్తించామని తెలిపారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమన్నారు. త్వరలోనే ఆలయానికి మంత్రులు రావడం జరుగుతుందన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు**

**జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు**

**జిల్లాలో పుష్కలంగా యూరియా మరియు ఇతర ఫెర్టిలైజర్స్ కలెక్టర్**

**ఎరువుల కొరత లేదు**

**వ్యవసాయ సిబ్బందితో ప్రతిరోజు మానిటరింగ్**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 13**: రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం లక్ష్మీనగరం గ్రామం ఎరువులు, మరియు పురుగు మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు.యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు, దుకాణం, గోదాంలోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ అందుబాటులో ఉన్నట్లు, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర గ్రామాలకు ప్రణాళిక బద్ధంగా, వివిధ పంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా మరియు ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయ బడుతోందని అన్నారు. జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు.మండలంలోని వివిధ గ్రామాలను, ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి,వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పనితీరు బెశ్





అన్ని పని దినాల్లో అందుబాటులో వైద్య అధికారులు సిబ్బంది
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రజాజ్యోతి 13 జూలై :** జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు సిబ్బంది పనితీరు బేష్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు ( ఇన్ పేషెంట్స్ ) , అవుట్ పేషెంట్లు (ఔటుపేషెంట్స్ ) ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నా యని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులపై కనికరం చూపని కరెంట్ అధికారులు



›విద్యుత్ సరఫరా లేక పంటలు వేసుకోలేకపోతున్న రైతులు.
›విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు కనెక్షన్ ఇవ్వాలని రైతుల ఆందోళన.

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 13:** దేశానికి అన్నం పెట్టె రైతన్ననే శివ్వంపేట మండల కరెంట్ అధికారులు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు..కాయ,కష్టం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న అన్నదాతలను మండల విద్యుత్ అధికారులు ఆగమాగం చేస్తున్నారు.పంటలు సాగు చేసుకుందామంటే కరెంట్ అధికారులు కనికరం చూపించడం లేదని,విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా కరెంట్ అధికారులు తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ట్రాన్స్ పార్మర్ వద్ద రైతులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం..గత ఐదు సంవత్సరాల క్రితం రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల విఠల్,బొగ్గుల గోపాల్,గోపాల మల్లయ్య తమ వ్యవసాయ పొలానికి బోరు మోటార్ల వినియోగం కోసం విద్యుత్ ట్రాన్స్ పార్మర్ గురించి డీడీలు కట్టారు.మూడు డీడీల ప్రకారం అధికారులు రత్నాపూర్ శివారు బాట మీద పొలంలో కరెంట్ ట్రాన్స్ పార్మర్ ను ఏర్పాటు చేసి కనెక్షన్ ఇచ్చి విద్యుత్ సరఫరాను అందజేశారు.కాని అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ వల్ల పొలంలోకి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని భావించిన రైతులు ట్రాన్స్ పార్మర్ ను అక్కడి నుండి కొంత దూరానికి తరలించారు.ఇదే రైతులు చేసిన పెద్ద తప్పుగా విద్యుత్ అధికారులు భావించి గత యాసంగి పంట నుండి ట్రాన్స్ పార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా నిలుపుదల చేశారని, ఇప్పుడు వానాకాలం పంటకు కనీసం వరి తుకం కూడ పోసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మండల కరెంట్ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనికరించడం లేదని రైతులు వాపోయారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి,రత్నాపూర్ బంజ నాగయ్య పొలం దగ్గర,బాట మీద పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పొన్నంను కలిసిన కొడకంచి శివప్రసాద్ గౌడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 13ఓ**
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మెదక్ జిల్లా శివ్వంపెట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అనుచరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు పార్టీ యువ నాయకుడు కొడకంచి శివప్రసాద్ గౌడ్( నాని) ఆదివారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యువ నాయకత్వం కూడా పార్టీకి ముఖ్యంగా అవసరమని అభిప్రాయపడ్డారు.యువ నాయకులు శివప్రసాద్ గౌడ్ తో పాటు ఆయన అనుచరులను అభినందించారు.ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు శివప్రసాద్ గౌడ్ కూడా కీలకంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే,అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కూడా అభినందిస్తూ వస్తున్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )13 జూలై:** రైతులకు ఇబ్బంది లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించారు.జిల్లాలో విద్యుత్ ఎంత వినియోగం ఉంది, దానికి తగ్గట్లు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్ధంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరాలో లోటుపాట్లు తలెత్తినా ఎడల యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించ డంతోపాటు మళ్లీ సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా చర్యలు తీసుకుంటున్నా మన్నారు.ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు.జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కలెక్టర్ వెంట విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావి ఆకుపై కోట శ్రీనివాస రావు చిత్ర పత్ర ద్వారా నివాళి



**కల్హే ర్. 13.జూలై. (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో చెట్ల పత్రాలపై దేశ విదేశా ప్రజ్ఞానశాలిల చిత్రాలను తన చేతులతో అద్భుతమైన చిత్రాలను గీస్తున్న కళాకారుడు సంయుక్త రాష్ట్రాలలో వైవిధ్య భరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటులు కోట శ్రీనివాసరావు గారి మరణం చాలా బాధాకరం సుమారుగా నాలుగు దశాబ్దాల పాటు సినీ ,నాటక, రంగాలకు ఆయన చేసిన కళా సేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయం, విలన్ గా, క్యారెక్టర్ గా ,ఆర్టిస్ట్ గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి, ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రావియాకుపై వేసిన చిత్రంతో శ్రద్ధాంజలి ఘటిస్తూ చిత్రపత్ర నివాళి.

## గోసాయిపల్లి నూతన రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**సిర్గాపూర్ జూలై 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామానికి నూతన రోడ్డు పనులను ఆదివారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యేతో గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు మాట్లాడుతూ... ఈ గ్రామానికి రోడ్డు కావాలని అట్టి కలను నిజం చేసినందుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గోసాయిపల్లి గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, సిర్గాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫలించిన పాతికేళ్ల పోరాటం

**-చెరువులో చేపల వాటా కోసం దశాబ్దాలుగా రెండు గ్రామాల మధ్య కొనసాగిన ఎడతెగని పంచాయితీకి తెర**


**-33 మందికి సభ్యత్వాలు కల్పిస్తున్న ఆర్డర్ కాపీని అందుకున్న కన్సాన్ పల్లి ముదిరాజులు**

**-పెద్ద చెరువులో వాటా దక్కడంతో మిఠాయిలు తినిపించుకున్న సభ్యులు**



**అందోలు, జూలై 13, (ప్రజాజ్యోతి):** పెద్ద చెరువులో సభ్యత్వం కోసం దశాబ్దాలుగా కొనసాగిన పోరాటంలో కన్సాన్ పల్లి ముదిరాజులు విజయం సాధించారు. పాతికేళ్లుగా ఇరు గ్రామాల మధ్య చేపల వాటా కోసం జరుగుతున్న గొడవలకు నేటితో తెరపడినట్లే. ఆదివారం మండలంలోని కన్సాన్ పల్లి ముదిరాజ్ సంఘంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మత్స్య శాఖ అధికారుల నుండి పెద్ద చెరువులో సభ్యత్వాల నమోదు ఆర్డర్ కాపీని ముదిరాజ్ సంఘ పెద్దలు అందుకోన్నారు. పాతికేళ్ల పోరాటం ఫలించిన సందర్భంగా మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ ఎడతెగని పోరాటం అంజయ్య ముదిరాజ్, ఈశ్వర్ ముదిరాజ్, కృష్ణా ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, సంగమేశ్వర్ ముదిరాజ్, దుర్గయ్య ముదిరాజ్, ఈశ్వరయ్య ముదిరాజ్ సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో పాతికేళ్లపాటు కొనసాగింది కొనసాగింది. పోరాటంలో సహకరించిన సంఘ పెద్దలకు, అధికారులకు శాలువతో సత్కరించారు. అనంతరం సంఘ పెద్దలు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పెద్ద చెరువు శిఖం 200 ఎకరాలలో గ్రామానికి చెందినది. మొత్తం చెరువు శిఖరంలో మూడవ వంతు కన్సాన్ పల్లి గ్రామానికి చెందినా ఇప్పటివరకు పెద్ద చెరువులో చేపట్టిన చేపల పెంపకంలో మనకు వాటా దక్కక పోవడంతో బాధాకరం అన్నారు. ఈ విషయంలో మనం ఆర్థికంగా ఎంతో నష్టపోయామని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా జరిగిన న్యాయపరమైన పోరాటంలో మనం ఆర్థికంగా ఎంతో నష్టపోయినా నేడు మనం విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంఘ సభ్యులంతా కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధ్యమే అన్నారు. చెరువులో వాటా కోసం గతంలో పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. మంజీరా నది నుండి ఎత్తిపోతల పథకం ద్వారా మన చెరువులోకి కాలువ ద్వారా నీరు అందుతున్న విషయం అందరికీ తెలిసిందే, దీని ఆధారంగా చెరువు శిఖం ఎకరానికి ఒక్కొక్కరి చొప్పున 150 మందిని సభ్యులుగా చేర్చవచ్చని భవిష్యత్తులో ఆ లక్ష్యం సాధించేదిగా మనందరి పయనం సాగాలని, మనం కలిసికట్టుగా ముందుకు వెళితే మన న్యాయమైన వాటా దక్కించుకోగలుగుతామని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు వెంకయ్య ముదిరాజ్, మహిపాల్ ముదిరాజ్, మల్లయ్య ముదిరాజ్, అంతయ్య ముదిరాజ్, జైరాములు ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, బాలకిష్టయ్య, మాణయ్య, చంద్రయ్య, మాణిక్యం, అంజయ్య, సుదర్శన్, దత్తయ్య, అశోక్, రవి, కిష్టయ్య, నర్సింలు, భూమేష్, శంకరయ్య, జోగయ్య తదితర ముదిరాజులు పాల్గొన్నారు.

# వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు



హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి


**కొల్చారం,( ప్రజాజ్యోతి)జులై 13:** కొల్చారం మండలం పైతర గ్రామం లో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిట సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని కులవృత్తులకు పెద్ద ఎత్తున అన్ని విధాల ఆదుకోవడం జరిగిందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ యువ నేత రవితేజ రెడ్డి ఇంటి నుండి డప్పు చప్పులతో, బ్యాండ్ మేళాలతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. కుమ్మరి సంఘం వారు బోనాలు తీసే స్థలానికి భవనం నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని ఎమ్మెల్యేను కుమ్మరి సంఘ సభ్యులు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, టిఆర్ఎస్ పార్టీ యువత ఐకాన్ అధ్యక్షుడు రవితేజ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, రామన్న ముదిరాజ్, దొడ్ల ఆంజనేయులు , మాజీ సర్పంచులు సంతోష ఎల్లేశం, మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి ఆరుట్ల ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి మల్లేశం, ఆంజనేయులు, శంకరయ్య, సత్తయ్య, గ్రామస్తులు, కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షులు భూమయ్య,సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న అనుసంధాన రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే. డాక్టర్ పి సంజీవరెడ్డి



**కల్హే ర్. 13.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ రహదారి అభివృద్ధి పనులలో భాగంగా, పట్టణాన్ని చుట్టుముట్టే రింగు రోడ్డుకు సంబంధించిన లింక్ రోడ్డు పనులను ఆదివారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పనుల పురోగతిని తెలుసుకొని, పనులు నాణ్యతగా చేయాలని అధికారులకు సూచించారు. ఆయనతో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ ఎంపీటీసీ పందరి రెడ్డి, తౌసిఫ్ మొల్సబ్, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడ మాస బోనాలు



**అల్లాదుర్గం జులై 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడమాస బోనాలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఆదివారం ఆషాడ మాస బోనాల సందర్భంగా ఈత నాంచారమ్మ దేవతకు ఘనంగా బోనాలు సమర్పించారు. సందర్భంగా కాన్సిరాం నగర్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో బొట్టు బోనం సమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. హైదరాబాద్ ప్రసిద్ధ జోగిని మహాలక్ష్మి బొట్టు బోనంతో విన్యాసాలతో పలువురిని ఆకట్టుకుంది. బోనాల మహోత్సవం సందర్భంగా పోతురాజుల విన్యాసం , డప్పు చప్పుళ్ళు, శివసత్తులు పూనకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు బాల కిషన్, రమేష్, సాయిలు, తదితరులున్నారు.

## ఘనంగా హమాలీ కాలనీ శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణ కేంద్ర పరిధిలో హమాలీ కాలనీలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మన బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం మన అదృష్టమని అ అమ్మవారి ఆశీస్సులతో అందరు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, బట్టల సంగన్న, సత్యనారాయణ, విశ్వనాథ్, కొల్లూరు మల్లేష్ ,భోగి రవి, మాలే దొడ్డి సాయి., రఘు కాంత్, గజిరే సంతోష్, రాజు వెంకటే, కాశీనాథ్, బిజ్జ గణేష్ సంగమేష్, మరాఠా పవన్, చిన్న నాగేష్, నాగేందర్ విష్ణు సంజీవ్, నాగేష్, బిర్లాధారి విజయ్, తదితరులు పాల్గొన్నారు

# బోనమెత్తిన మాజీ ఎమ్మెల్యే

వైభవంగా మాత నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాలు

**మెదక్ (ప్రజాజ్యోతి ) మెదక్ జిల్లా కేంద్రంలో** ఆషాడ మాసం పురస్కరించుకొని పట్టణ ముదిరాజ్ సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ జాతర వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల పండుగ ఉత్సవాలలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకొని నల్ల పోచమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్రంలో వర్షాల సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని నల్ల పోచమ్మ తల్లిని కోరుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు సున్నం నరేష్,సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా



సన్మానించారు. ఈ మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు, కో కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్ లింగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, న్యాయవాది జీవన్ రావు, నాయకులు గౌస్, సంతోష్, ముదిరాజ్ సంఘం నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత.

మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**కల్హే ర్. 13.జూలై. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలో ని నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి నివాస గృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి . నుంచి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కల్హేర్ మండలం కేంద్రం లోని అలీ ఖాన్ పల్లికి చెందిన లక్ష్మీ, వాసర గ్రామానికి చెందిన ఉషాబాయిలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టి. ఆర్ ఎస్. వి. జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయా రెడ్డి, నాయకులు రవీందర్ నాయక్. పరశురాం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా భవానీ మాత బోనాల వేడుకలు

**లి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న ఆడపడుచులు**



**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆషాడ మాసం పురస్కరించుకొని న్యాల్కల్ మండల పరిధిలో ఉన్నటువంటి భవానీ మాత అమ్మవారి బోనాల పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, దీప దూప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడపడుచులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్లతో బోనాలు నెత్తిన పెట్టుకొని కాలినడకన భవాని మాత ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్ళు శివసత్తుల పూనకాలతో పండుగ సందడి హోరెత్తింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆషాడ మాసం పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, వానలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి ఇంటా పసిడిసిరులు కురవాలని ఆ అమ్మవారికి వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు చిన్నారులు భవాని మాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

? జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి.



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జులై 13** గ్రామదేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ తల్లి కరుణ కటక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట బాగా ఉండాలని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. ఆదివారం ఆషాడ బోనాలు భాగంగా మండల కేంద్రమైన కౌడిపల్లి లో బోనాల జాతర అత్యంత భక్తులతో గ్రామస్తులు నిర్వహించారు. గ్రామంలో సాయంత్రం అందంగా అలంకరించిన బోనాలను సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకొని పోతరాజుల విన్యాసాలు ,డప్పుల దరువులు ,డీజే సౌండ్ డప్పుల మోతలతో గ్రామ ప్రధాన విదుదలకుండా భారీగా తరలి వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు. ఈ బోనాల ఉత్సవాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి హాజరయ్యారు. బోనాల ఉత్సవ కమిటీ సుహాసిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆషాడ మాసం బోనాలు ఎంతో ప్రత్యేక మన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల కమిటీ ఉత్సవ సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ,యువకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మధుర జ్ఞాపకాలకు నాలుగు దశబ్దాలు**



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1986 1987 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు నాలుగు దశాబ్దాలు, 38 ఏళ్ల తర్వాత ఒకరినొకరు పలకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రుక్మయ్య, మల్లారెడ్డి, వీరేశం, పాషామియాలను పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఆనాటి రోజులను గుర్తుచేసుకొని మధుర జ్ఞాపకాలతో ఆనందోస్థులయ్యారు. పాత మిత్రులందరినీ గుర్తుచేసుకొని కలుసుకోవడం ఆనందంగా ఉందని, ఆధ్యాత్మిక దృష్టి పెట్టాలనే సహచర విద్యార్థి ధ్యాన గురువు నరసింహ గౌడ్ కొన్ని నిమిషాలపాటు ధ్యానం చేయించారు. మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ స్థాయిలో ఉన్నామన్నారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.